# శ్రీ సూక్తము

## లలితానందనాథ

## లలితాప్రసాదు జమ్ములమడక

శ్రీ మాత్రేనమః

ప్రాస్తావికము

పంచదశ ఋక్కులలో ప్రసిద్ధమైన "శ్రీ సూక్తం" ఋగ్వేదం ఐదవ మండలంలోని నాల్గవ అష్టకంలోని 4వ అధ్యాయంలో 34వ వర్గం తరువాత ఖిలసూక్తంగా వున్నది.

భాష్కల మహర్షి ఋగ్వేదాన్ని గ్రంథంగా భావించి గ్రంథ విభజన చేశారు. వారు 'ఖిలసూక్తాల'ను పరిశిష్టంగా భావించారు.

వారి తరువాత సాంఖ్యాయనముని తన సంహితభాగంలో గల ఖిల్య సూక్తులను ఋగ్వేదాంతర్గత సూక్తులగానే భావించి వాటిని ప్రత్యేకంగా వాలఖిల్య సూక్తులుగా పరిగణించలేదు.

కాత్యాయన మహర్షి తన 'ఋగ్వేద సర్వాను క్రమణిక' అనే గ్రంథంలో ఋషి ఛందో వివరణలు వ్రాసి, బుగ్వేదంలో మొత్తం 1017 సూక్తులను, 11 వాలఖిల్యసూక్తులను కలిపి మొత్తం 1029 సూక్తులుగా నిర్ణయం చేశారు.

శౌనకాచార్యులు ఋగ్వేదాన్ని 85 అనువాకాలుగాను, అందుమొత్తం 1017 సూక్తులు మరియు 8 భాష్కల సూక్తాలు ఉన్నాయని వెరసి 1025 సూక్తాలుగా విభజించారు. వారు వాలఖిల్య సూక్తాలను పరిగణలోకి తీసుకొనలేదు.

కాత్యాయన ముని ప్రవచిత ఋగ్వేద సూక్త సంఖ్య అనేక ముద్రిత ప్రతుల ద్వారా ప్రచారంలో ఉన్నది.

'భాష్కలుడు పైల మహాముని శిష్యుడు. ఆయన ఋగ్వేదాన్ని పైల మహాముని

‘శ్రీ సూక్తం’ ఋగ్వేదంలోని ‘ఆత్రేయ’ మండలానంతరం ఉన్న ఖిల భాగంలో ‘అగ్నిరైతి..’ అనే మంత్రంతో మొదలయ్యే ఐదు మంత్రాల తరువాత ‘హిరణ్యవర్ణాం..... అని మొదలై 15 ఋక్కుల సూక్తంగా, శ్రీ దేవాసంబోధనాపరంగా చెప్పబడిన అతి ప్రశస్తమయిన సూక్తము. ఈ 15 ఋక్కులకు తోడు ఋగాభాసాలైన 16 శ్లోకాలు ప్రక్షిప్తాలుగా కొన్ని పాఠాలందు (మొత్తం 31 శ్లోకాలు) చేరి ఉన్నాయి.

కొందరు వ్యాఖ్యానకర్తలు దీని నుంచి 12 శ్లోకాలను మాత్రమే గుర్తించారు. మరి కొందరు ‘వర్షంతుతే...’ అని మొదలయ్యే మంత్రాన్ని కూడా కలిపి 13 శ్లోకలను శ్రీ సూక్త పరిశిష్టాలుగా గుర్తించారు.

శ్రీ సూక్తం అనాదిగా హిందువులందరకు శ్రీదేవీ పూజా రహస్యసారంగా తత్వార్థ విచారంతో ప్రాముఖ్యాన్ని సంతరించుకుని జప,పారాయణ, హోమాదులందు విస్తృతంగా వినియోగ పడుచున్న ఉపాసనా రహస్య విశేషం.

శ్రీదేవి అగ్ని షోమాత్మిక, మూల ప్రకృతి. మహామాయ, మిధ్యా జగదధిష్ఠాత్రి. త్రిమూర్తి జనని అయిన యాదేవి, వేదము కర్మ జ్ఞానములను బోధింప, తంత్రములు కర్మ యజ్ఞమును ‘బాహ్యపూజ’గను, జ్ఞాన యజ్ఞమును ‘అంతరోపాసన’ గను, వివరించి తెలిపినవి.

అంతరోపాసనాభ్యాసమున జ్ఞానోత్పత్తి కలుగుననుట సప్రమాణిక శాస్త్రము.

‘‘బాహ్య పూజా ప్రకర్తవ్యా గురువాక్యానుసారతః ।
అంతర్యాగాత్మికా పూజా సర్వ పూజోత్తమా మాతా ।
బహిః పూజా విధితవా యావద్ జ్ఞానం నజాయతే ॥

- వావకేశ్వరతంత్రము.

శ్రీ సూక్తమందలి పంచదశ ఋక్కులు స్వతంత్రములై, ప్రతి ఋక్కునకు ఋషి, ఛందస్సు, దేవత, బీజ, శక్తి, కీలకాదులు, వినియోగము కలవు

15 ఋక్కులతో కూడిన శ్రీ సూక్తమునకు, శ్రీమాత తనయులు. ఆనంద, కర్దమ, చిర్లేతులు ఋషులు.

ప్రథము, ద్వితీయ, తృతీయ ఋక్కులు. 'అనుష్ఠు ప్ఛందోబద్ధము.

చతుర్ధము 'బృహతీ', పంచ, షష్టములు 'త్రిష్ఠప్'

చతురర్ధశాంతము వరకు 'అనుష్ఠుప్', పంశదశీఋక్కు ప్రస్తార పంక్తి ఛందోబద్ధము.

బీజము - హిరణ్యవర్ణాం

శక్తిః - తాంమ ఆవహ జాతవేదో

కీలకం - కీర్తి మృద్ధిం దదాతుమే.

శ్రీయన బ్రహ్మ పదార్థము. 'శ'కార, 'ఈ'కార, 'రేఫ'లతో కూడుకునియున్నది శ్రీ శబ్దము.

'శం' - అనునది సుఖ శబ్దవాచి (వదంతి శం సుఖం శ్రేయః - మాతృకాభిదానం)

'ఈ' - మహామాయా, లక్ష్మీ, త్రిమూర్తిమూర్తి.

('ఈ' త్రిమూర్తిర్మహామాయాలక్ష్మీః ఈకారఉచ్యతే - మాతృకా)

'రేఫ' - మనః ప్రకాశపరము

(రేఫపకాశ దర్మనో దీపోరేఫో కృష్ణః పరంబలీ - మాతృకా)

'శ'కార సంకేత సుఖానందము. రేఫ సంకేత ప్రకాశమయ జ్ఞానము. 'జ్ఞానానందమయా మహామాయా, త్రిమూర్తి మూర్తి' శ్రీవాచక 'బ్రహ్మశక్తి' ఇట్టి శబల

15..... విన్దేయం పురుషానహమ్.

ఫలశృతి: (అనుబంధశ్లోకాః)

1. యశుచి......

17. ...... నారాయణి నమోస్తుతే ॥

నిరుక్తకారోక్త శ్రీసూక్త ఫలశృతి:-

యః । శ్రీకామః । సశుచిః । ప్రయతశ్చభూత్వా సతతం సంకల్పదినాది పంచదశ్యాబ్దేషు ప్రత్యహంస్వశోకోక్త విధానేన అగ్నిం సంస్కృత్య ।

శ్రీ సూక్త పంచదశ ఋగ్భిః పంచదశాజ్యాహుతీః హుత్వా ॥

తితః పరం శ్రియః శ్రీ సూక్త స్థ పంచదశర్చం సాకల్యే నేకవారమితి యధాశ్త్యశక్త్యఖండ పారాయణం కుర్యాత్। అధవా పంచదశవారయఖండ పారాయణం కృత్వా తితి ఏకైకా మృచం విధివ ద్యధా సంఖ్యంజపేతి । తదశక్తా లౌకికేగ్నావపి పంచదశ ఋగ్భిః ప్రత్యహం పంచదశా జ్యాహుతీ ర్హు త్వా పంచదశవారం శ్రీసూక్తం జపేత్తస్య శ్రీకామస్య తస్మిన్నేవ జన్మని మహతీ శ్రీప్రాప్తి ర్భవిష్యతీతి విజ్ఞాయతే విధివదనుష్ఠా నాసమర్థస్యతి ఛాయా మాత్రంవా యధా యోగ్యేం వాఫలం భవతి ప్రతిబంధక బాహుల్యేతు జన్మాంతరే ఫనాను భవోభవిష్యతీతి సిద్ధాంతః ॥

- మంత్రరహస్యం.

ఆవాహ: - మే + ఆవహ - మ ఆవహ = నాకొరకు పిలువుము.

'మమ సర్వాభీష్ట సాధనాయ' - పృద్వీధర భాష్యం

అగ్నేః దేవ హోతృత్వాత్ ఆవాహనం ఇతిభావః -

- సాయన భాష్యం.

- 'సాన్నిధ్యం కురుష్వ'' - సౌభాగ్య సంజీవనం

(హే అగ్నే! శ్రీ సాన్నిధ్యమును పొందింపుము)

- ఆకర్షయ - శతానందవృత్తి.

లక్ష్మీం: లక్ష్మీ - లక్ష్మీ అనుపదము శోభ, సంపత్తి, పద్మము.

అనువానిపరంగా వాడబడుచున్నది.

లక్ష్మీ - 'లషతి' అను మూలధాతువు నుండి ఉద్భవించినది.

లషతి యన లాభము, లాభాత్, లేదా లక్షణాత్ లేక లాంఛనాత్.

- నిరుక్త సారాన్ని స్వీకరించి జ్ఞాన, ధన,ధాన్య, జయాదుల నొసగునది

కాన 'లక్ష్మీ' అని నిర్వచించబడినది.

- శతానందవృత్తి.

- సర్వశుభలక్షణ సంపన్నాలక్ష్మీః - శ్రీగుణరత్నకోశం

- లక్షణవతీ - శుభప్రదాత - సౌభాగ్య భాస్కరం

- లక్ష్మీ - ర్లక్ష - లక్షణాదితి - సర్వమనుజులచే యాపేక్షింపబడు

శుభలక్షణములు కలిగినది.

- యాస్కనిరుక్తానుసారం.

- లలితా శారదా లక్ష్మీ రేకైన భగవత్యుమా

హరిణీం - పసుపు వర్ణము గలది - ఈమె హరిద్రాభ.

(హరితవర్ణా - పృద్వీధరభాష్యం)

- హరిద్రాచూర్ణ మూర్తిగా దుర్గను, విఘ్నేశ్వరుని పూజించే ఆచారము

మనకు కలదు.

- 'ని' యన అవిభాజ్య, 'హరిణి' అనవిష్ణ్వైక్యరూపిణి, తదభిన్న, అవిభాజ్య

- శ్రీగుణరత్నకోశం

- 'హృ' అను ధాత్వర్థం - దూరముగొనిపోవుట

- భక్త పాప మనోదూర, సర్వదారిద్రనాశిని.

- సౌభాగ్య సంజీవని.

సువర్ణరజతస్రజాం: -

- 'తప్తస్వర్ణ సవర్ణాభాం' - శ్రీ పురాణం

- పుటము పెట్టిన బంగారు, వెండి రంగులు కలిగినది.

- సువర్ణ, రజత స్రజములతో (దండలతో) శోభిల్లునది.

- పృధ్వీధరులు శ్రీలక్ష్మిని, 'హేమ రౌప్యమయకమల మాలాలంకృతారాలు'

అని వ్యాఖ్యానించిరి.

- ఈ స్రజము సర్వ ప్రపంచ సూచితము. హేమవ ఆకర్షణీయము.

రౌప్యము తేజోవంతము. అట్టి ప్రపంచము శ్రీదేవి

స్నిగ్ధమగునని లక్ష్మీధరవ్యాఖ్యానము.

హిరణ్మయీం:

- హిరణ్య పదమునకు చివర 'మయిత్' అను పదము చేర్చగా శ్రీలక్ష్మి
  హిరణ్యప్రాచుర్యరూపంగా మారి పరమోత్కృష్ట అదృష్ట సంజ్ఞక సంపన్నురాలగుచున్నది. 'హిరణ్య వికార రూపంగా' వ్యక్తావ్యక్త.
- ప్రపంచాలకు వరేణ్య భర్గగా, దివ్య తేజస్సుగా వ్యక్తమగుచున్నది.
- 'పవిత్రం వై హిరణ్యమ్' - స్మృతి.
- శ్రీ నీలకంఠుడు. మూలప్రకృతియైన శ్రీదేవిని ఉపాదాన కారణ భూతమై
  మిధ్యాజగదధిష్ఠాత్రిగను జగన్నిర్మాణ హేతువుగను, పంచకృత్యపరాయణగను అభివర్ణించెను.
- 'హిరణ్యరూపేణ అభివ్యక్తామ్' - శతానందవృత్తి
- 'హి' యన వజ్రము; రేఫమన 'అగ్ని'. హిరణ్యరూప శ్రీదేవి 'తత్కాంతిప్రచురాం'. హిరణ్మయి వజ్రకాంచన సన్నిభ. తేజః పుంజము.

పరోక్షార్ధము:

వైదికాగ్ని మర్త్యః, క్రతుః, సాదుః, అని త్రివిధములు.

మర్త్య : - హోమ గుండమున ప్రజ్వలించిన వైదికాగ్నిగాను.

క్రతు : - సాధకుని సంకల్పబలముగాను

సదా తడయుచుండు మూలాధార స్థిత కుండలిని శక్తి కా తేమ యందక పోగా "హస్తినాదములో' ఆ కుండలినీ శక్తి సుషు మ్నాంతర్గత మార్గమున శిరోగతి సహస్రార కమలము వైపు మెరుపు వేగముతో ప్రయాణించును.

ఈ ప్రయాణమున కుండలిని రూప పరాశక్తి వివిధ చక్రముల యందు వివిధ కాంతులతోను, వివిధ నాదములతోను సాధకుని కనుభూతమగును.

"అగ్ని స్తుష్టో యజమానాయ శ్రియం ప్రయచ్ఛతి" - శృతి అనగా పరమేశ్వరానుగ్రహముచే సాధకుని చిచ్ఛక్తి విభూతియైన శ్రీ లక్ష్మిని అనుగ్రహించుట యనుట జాతవేదుడు. స్వాధిష్టాన గత యజ్ఞపురుషుడు. స్వాధిష్ఠానాగ్ని ప్రజ్వలింపగా సహస్రార మందలి చంద్రమండలాంతర్గత చైధవ స్థానమున అమృతస్రావము కాగా, మాయామయ క్లేశ నివారణయై, మంత్రి, మంత్ర, మంత్రదేవతా త్రిపుటి నశించి మహాత్రిపుర సుందరి చిచ్ఛక్తి వికాసముగా సాధకుని జేరును. ఇదియే ఆత్మ సాక్షాత్కారము.

"యోనౌకనక పుంజాభం హృది విద్యుచ్ఛ యోజ్వలిం
ఆజ్ఞాయాం చంద్ర సంకాశం మహాస్తవ మహేశ్వరి"

- సౌభాగ్య విద్యాహృదయము.

శ్రీలక్ష్మీ తేజము మూలధారమందు బంగారు వర్ణముగను, అనాహతమునందు మెరుపుల శోభను. ఆజ్ఞయందు చంద్ర తేజమును కలిగి యుండును.

ఈ ఋగర్ధమున ఇమిడి యున్నది ఈ యోగానుభవమే.

ఋక్సంబంధ ఋషి న్యాసారికములు:

జాతవేద ఋషి: 1

1. హిరణ్య వర్ణాయైనమః

2. హరిణ్యైనమః

3. సువర్ణస్రజాయైనమః

4. రజతస్రజాయై నమః

5. చంద్రాయైనమః

6. హిరణ్మయైనమః

7. లక్ష్మై నమః

ఋక్ప్రయోగాదకము:

హిరణ్య వర్ణా మిత్యుక్తాం శ్రీ సూక్తే ప్రథమామృచమ్ ।

శ్రీం హ్రీం క్లీం మితి వినస్య హిరణ్య ప్రతిమాం యజతే ॥

లక్ష్మీం సంపూజ్య వారిద్ర చూర్ణసౌవర్ణ పంకజైః ।

రాజతైః పుండరీకైశ్చ పూజ యేద్గాస్సువాసినీః ॥

పూర్ణేందౌ పూర్ణకుంభేవా ధ్యాత్వా నారాయణీం పరామ్ ।

ప్రాప్యాక్ష మాలాంసౌవర్ణీం కమలాసన సంస్థితిః ॥

ఋచంతు ప్రజపే దాద్యాం ప్రత్యహం త్రిసహస్రకమ్ ।

త్రిసంధ్య మేవం లక్షాంతే క్షీరైర యుత తర్పణమ్ ॥

సహస్ర మాజ్యహోహశ్చ శతిబ్రాహ్మణ భోజనమ్ ।

సువాసినీనాం దశకం సాలంకార మదార్చయేత్ ॥

ఏకాం ధేనుం సవత్సాంచ శ్రోత్రియయ ప్రదాపయేత్ ।

-‘ నీతిశాలినం లక్షయతీతిలక్ష్మీః’

- నీలిశాలురను రక్షించునది.

- ‘లక్ష్య యోగిభిః ఇతి లక్ష్మీః’’

- యోగులచే లక్షింపబడునది.

- శ్రీగుణరత్నకోశం.

అనపగామినీం - ‘అపగమనరహితాం - అనపాయునీం’’

- సౌభాగ్యభాస్కరం.

- అచంచల, స్థిర, అక్షర, బ్రహ్మసమ్మితయైన శ్రీలక్ష్మిని

- ‘స్వాభావికీజ్ఞాన బలక్రియాచ’ - స్వాభావికంగా బ్రహ్మభిన్నయై ఇచ్ఛా జ్ఞాన క్రియాశక్తిరూపయై యుండు ‘శివశక్త్యైకరూపిణియగు లలితాంబను.

- ‘కదాపిదపిమాం త్యక్త్వా అన్యత్ర గంతుం అనుద్యుక్తాం. మదేకాశ్రమ నిష్ఠాం’ - పృద్వీధరభాష్యము.

- ఏనాడును విడచియుండునది. అనగా సాధకునికి ఏనాడును

విడవనిదిగా సాక్షాత్కరింపవలెనని భక్తభావము.

అనప : న + అప -

- అడః - నీరు, అనడ - నీరుకానిది

ప్రవహించు తత్వముగలది నీరుకొన, ‘అనప’

పదవాచ్యయైన శ్రీలక్ష్మి, నీరుదలె కాక అచంచల

అవిభావనము.

- శ్రీవిద్యారణ్య భాషానుసారము 'గుఙ్ఞములు ఇంద్రియ సంకేతములు.

కాన అశ్వపరప్రయోగం ఇంద్రియపాటవ సంకేతము.

పురుషాన్ : - 'పుత్ర మిత్ర దాస భూతాని' - సౌభాగ్యభాస్కరం

- 'పుత్రాదీన్' - పృధ్వీధరభాష్యం

- అంతఃకరణ సమిష్టి 'పురుష' పరసంకేతము 'మనోబుద్ధ్యహంకార చిత్తాదులు' అంతః కరణ చతుష్టయము గావిదతము. సాధకుడే అంతఃకరణశుద్ధిని కోరుచున్నాడు.

పరోక్షార్ధము:

- "పరోక్షేణ పరోక్ష ప్రియా ఇవహిదేవాః"

  - శ్రుతి.

- ప్రత్యక్ష విషయాన్తర్గత జ్ఞానమే పరమేశ్వరి

- 'లక్ష్యార్థా, లక్షణాగమ్యా, విమర్శరూపిణీ" ఇత్యాది నామములతో శోభిల్లినది శ్రీలక్ష్మియే

- అంతర్ముఖుడైన సాధకుడిందు మూలముగా తేజస్సును, వాగ్వికాస, ఇంద్రియబల, అంతఃకరణ శుద్ధిని, తదనుగుణ 'మహోదయప్రాప్తి'ని, శ్రీలక్ష్మీ సాక్షాత్కార మాపేక్షించి, స్వాధిష్ఠాన చక్రగత జాతవేదాగ్ని రూప పరబ్రహ్మ

నామావళి:

8. అనపగామిన్యైనమః

ఋుక్ప్రయోగక్రమము:

ఋుచం ద్వితీయాం శ్రీ సూక్తే ప్రతిపాయం సహస్రకమ్।

ప్రజపే న్ని యతాహారః ప్రత్యక్షర సహస్రకమ్ ॥

త్రియస్త్రింశ ద్దినే రాత్రే స్వప్నే లక్ష్మీం ప్రసీదతి ।

శాంతి కర్మాదికం సర్వం ప్రాగుక్తవ దుపాచరేత్ ॥

అవిఘ్నేన జపస్సిద్ధ్యే ద్యది లక్ష్మీ ప్రసాదితః

అనపాయాం శ్రియం యాతి హిరణం గోనదాదికన్ ।

అనపాయా భవేలక్ష్మీ స్త న్య జన్మని నాన్యథాః ॥

- మంత్రకల్పార్ణవము.

3. అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాద పబోధినీమ్ ।

శ్రియం దేవా ముపహ్వయే శ్రీర్మాదేవీ జుషతామ్ ॥

అశ్వపూర్వాం - రథమధ్యాం - హస్తినాదప్రబోధినీం - శ్రియందేవీం - ఉపహ్వ యే - శ్రీః - మా - జుషతాం ॥

ప్రకటార్థము:

అశ్వములు ముందుండ, రథములు మధ్యగాగల, చతురంగ బలేశ్వరి, ఆగమనమును తెలుపుచూ గజ సమూహములు ఘీంకారములు సలుపగా, అట్టి ప్రకాశమానయగు శ్రీదేవి సామీప్యసిద్ధికి నేను ప్రార్థించెదను.

రథమధ్యాం: అశ్వసముదాయమునకు, శ్రీలక్ష్మి రథము మధ్యగా నుండగా

- "రథం శరీర మిత్యాహుః ఆత్మానం రథినం విదుః"

"శరీరం రథమేవచ' - ఇత్యాది శృతి వాక్యార్థాను సారం. సాధక శరీరమే

రథము. అందుండి నడుపునది బ్రహ్మాత్మైక్య స్వరూపిణి - లలితాంబికయే

- "దహ్రం విపాపం పరమేశ్మభూతం, యత్పుండరీకం పురుమధ్యసంస్థమ్"

- తైత్తరీయ నారాయణ ప్రశ్న.

- 'రథం' పదం'రం' అనెడి మూలధాతువు నుండి యుత్పన్నమైనది. 'రం'

అన ఆనందవాచి, సుఖవాచి, కాన ఆనందపరుచునది. (రమ్యతే అనేన

అత్ర), శ్రీలక్ష్మి హృదయాతరాళస్త, దహారాకాశరూపిణి, శరీరమధ్యస్థయై

'రథమధ్యస్థ'దా సంబోధింపబడుచున్నది.

హస్తినాదప్రబోధినీం:

- 'హస్తిదాం గాదనే బృంహితేన ప్రబోధినీ, ప్రకాశేన జ్ఞాపికాం'

- సౌభాగ్య భాస్కరం .

- హస్తిసముదాయపు ఘీంకారనాదముతో మేల్కొనినది.

అనగా శ్రీలక్ష్మి భక్తులచే ఆ(శ్రయించదగిన తేజః పుంజము.

- శ్రీలక్ష్మి కార్యకారణ నిర్ముక్త - కామకేళీ తరంగిత.

- శ్రీగుణరత్నకోశము.

- 'లోకత్తు లీలాకైవల్యం''

- బ్రహ్మసూత్రములు (2.1.33)

ఈ వాక్యార్థానుసారంగా చెప్పబడిన శ్రీ మహావిష్ణు సహిత శ్రీలక్ష్మి సాక్షాత్తు

'లీలా విగ్రహధారిణి''.

- 'దేవీం' యన సుషుమ్నా మార్గ క్రీడన శీల. ప్రకాశశీలము. 'సత్యంభరాప్రజ్ఞ' గా సచ్చిదానందరూపిణి.

ఉపహ్వాయే :

'సమీపం ప్రత్యాహ్వాయ'.

- సౌభాగ్యభాస్కరం.

- అట్టి శ్రీదేవి నాహ్వానిస్తూ ప్రార్థించుచున్నాను అని యర్థము.

- 'మత్ సమీపం ఆగచ్ఛ ఇతి ఆహ్వాయే'

- పృద్వీధర భాష్యము.

శ్రీ+ యా + జుషతామ్:

- 'మాతి, పరిమితాభవతి'

- సౌభాగ్యభాస్కరం.

దరస్మేర ధీరాం కరకలిత పద్మా ద్వినయనాం

లసద్గ్రీవాం క్షేమాంకుశ విశద నాభిసరసిజాం

భజావి త్వాం దేదీం ప్రణతజన సౌభాగ్య జననీం ॥

నామావళి:

9. అశ్వపూర్వాయైనమః

10. రధమధ్యాయైనమః

11. హస్తినాధ ప్రబోధిన్యైనమః

12. శ్రీ యై నమః

13. మాయై నమః

14. దేవ్యై నమః

బుక్ప్రయోగక్రమము:

శ్రీ సూక్తేతు తృతేయర్చ; శ్రీ బీజేన సమాయకమ్ ।

న్యాసంకృత్వా జపేన్నిత్యం ప్రాతఃప్రాతః సహస్రకమ్ ॥

ఆద్వా దశాబ్దా త్సిద్ధి స్యాద్ధన్య ద్దుర్గా విదానవత్

మంత్ర సిద్ధో భవే ద్రాజా శత్రూన్ జిత్వా లభేశ్రియమ్ ॥

- మంత్రకల్పార్ణవము.

4. కాం సోస్మితాం హిరణ్య ప్రాకారా మార్ద్రాం జ్వలన్తీం తృప్తాం తర్పయన్తీమ్ ।

పద్మేస్థితాం పద్మవర్ణాం తామిహోసహ్వాయే శ్రియం ॥

కాం - సోస్మితాం - హిరణ్యప్రాకారం - ఆర్ద్రాం - జ్వలన్తీమ్ - తృప్తాం - తర్పయన్తీం - పద్మేస్తితాం - పద్మవర్ణాం తాం - ఉపహ్వాయే - శ్రియం.

- సౌభాగ్యభాస్కరం.

బంగారము వంటి ఉత్కృష్టమైన వర్ణము గలది. 'హిరణ్యం విష్ణు రాఖ్యాతం'

అనుటచే బ్రహ్మము యొక్క ప్రకృష్ట ఆకారిణి లేక బ్రహ్మ స్వరూపిణి.

- ప్రాకారమన వెలుపలి గోడ.

తదర్థమున 'సువర్ణవరణాం'

- పృధ్వీధర భాష్యం.

- 'హిరణ్యయేన పాత్రేన సత్యస్యాపిహితం ముఖం'' - ఈశోపనిషత్.

ఆర్ద్రాం :

క్లిన్నామ్ - క్షీరోదధే రుత్పన్నత్వాత్''

- సౌభాగ్యభాస్కరం.

క్షీరోదజ గాన నిత్యక్లిన్న, ప్రేమానురాగములు సదా ప్రసరించునది.

- 'శీతలగుణాం', దయాపూర్ణసుశీతల.

- 'ఆర్ద్రాయా రుద్రః ప్రధమాన ఏతి''

ఈ దర్శనానుసారం రుద్ర స్వరూపియైన ఆర్ద్రా నక్షత్రమండల మందు తేజోవంతమైన

కమలాకృతి కలిగినది.

- 'సాయనాచార్య' వచనాను సారం. శ్రీలక్ష్మి ''ఆర్ద్రా నక్షత్రమందు క్షీరోదజగ జన్మించి

- పృద్వీధరభాష్యం.

సాధక భక్తిప్రపత్తులకు తృప్తయై సదా సంతసించునది.

- క్షీరాబ్ధితో పోల్చబడిన సహస్రార స్థిత చంద్రమండలమును చేరి తడిసినది.

తర్పయంన్తీం :

- 'భక్తాన్మనోరథైః తిశేషః' - సౌభాగ్య భాస్కరం భక్తులకు పురుషార్ధములనొసగి,

సకల మనోకామనలను సిద్ధింప జేయునది.

- 'వరప్రసాదానుగ్రహ విశేషైః స్వభక్తానాం వాంఛాపూర్తికాంణీమ్'

- పృద్వీధరభాష్యము.

- సకల పురుషార్ధప్రద, వరవరదయై భక్తమనో వాంఛితముల నొసగునది.

- అమృతేశ్వరియై స్రవించి, అనిర్వచనీయమైన ఆనందమొసగునది.

- 'అమృతేశ్వరి - అమృతంస్రావయ'. సహస్రారమున అమృతస్రావ మొనరించునది.

పద్మేస్థితాం :

'కమలే ఆసీనాం' - సాయనభాష్యం

- 'పద్మాధిష్టితాం'- పృద్వీధరభాష్యం

ఈమె కమలాలయ.

- పరమోత్కృష్ట మందహాస ముఖియైన పరబ్రహ్మ స్వరూపిణి, దయార్ద్ర హృదయ నిత్యతృప్తగా భక్త హృత్పద్మమున నిలిచి అమృతేశ్వరిగా భక్తులకు పరానందానుభూతి నొందించుచు తన్ను కరుణింపరమ్మని భావన.

ఋక్సంబంధ న్యాసాదికము:

ఆనంద - ఋషిః; బృహతి - ఛందః; శ్రీలక్ష్మీ - దేవతా.

కాం - బీజం, హ్రీం - శక్తిః, హ్రీం - కీలకం.

- శ్రీ లక్ష్మీ ప్రసాదసిద.

ధ్యానం:

వరదాభయ శుక పుస్తక కర కలితాం

కమల మధ్యగాం కలయే

కమలాం సస్మిత వదానా కనకావరణ స్థితాం కాంచిత్ ॥

- సూక్తార్థరత్నాకరము.

నామావళి:

15. కాయైనమః

16. సోస్మితాయై నమః

17. హిరణ్య ప్రాకారాయై నమః

18. ఆర్ద్రాయై నమః

19. జ్వలంత్యై నమః

ప్రకటార్థము:

నాయొక్క అశ్రీక్షయార్థము, చంద్రసమోల్లాస ముఖీ, భాస్వత్, కీర్తి రూపమున ప్రకాశించు, మహాధని, దేవసేవిత, పరమోదార, మహాపద్మాటవీసంస్థ, ఈంకార వాచియైన శ్రీదేవిని శరణు వేడెదను.

వివరణము:

చంద్రాం :

'చందన త్ప్రకాశమానాం' - సాయనభాష్యం

- 'సంతోష కారిణీం' - పృద్ధీధరభాష్యం

ప్రభాన పదయుతముగ నీయె వరేణ్యభర్గ, అక్షీణ చంద్రప్రభ.

- 'అక్షీణభాసాం చంద్రాఖాం' - భాగదేయభూషణం.

ప్రభాసాం :

'ప్రకృష్ట బాః కాంతి యస్వాః' - సాయనభాష్యం

- 'ప్రకర్షేణ భాస్వతీం' - పృద్ధీధరభాష్యం

అపరిమిత తేజస్సు కలది.

యశసాజ్వలన్తీం :

- 'కీర్త్యా ప్రకాశమానాం' - సాయనభాస్కరం.

- 'యశసా + జ్వలన్తీ' - ఉత్కృష్ట కాంతిచే ప్రకాశించునది.

- సూర్య, చంద్ర నక్షత్రాదులయందు కాంతిగా శోభిల్లునది అనగా వారి యందలి ప్రకాశ మీమెయే.

శ్రీయం :

యోగినాం ప్రేషయం త్యారేత్వతప్వాజార్థంహిసర్వదా' - సౌభాగ్యహృదయం.

- సమస్త అంగ, ఆవరణ, నిత్య, తమ్నాయ.

పరివార దేవతారాధ్య, శ్రీచక్రనగరసామ్రాజ్ఞి - స్మరణం

- సాధక సకలేంద్రియాష్మాత్రులైన సర్వదేవతలు. ఇంద్రియసంఘాత వశమొనర్చి, శివ - శక్త్యైక్య సాధనమున తోడిచ్చి, భక్తున కమృతత్వ సిద్ధి లభింప శక్తిపాతమున కనుగుణముగా వ్యవహరింతురుగాన ఈమె 'దేవజుష' మంత్ర శాస్త్రమున ఏకాశీతి వ్యాససారమిదే.

ఉదారాం:

- 'ప్రగల్భాం' - సాయనభాష్యము.

ఔదార్యగుణ సంపన్న.

- 'విస్తారాం' - పృద్వీధర భాష్యము.

శ్రీలక్ష్మి ఉద్దామవైభవ, ఉదార కీర్తిగలది.

- 'లబ్దపాపమనోదూరా' - నామత్రిశతి.

శ్రీలక్ష్మిక్షయస్వభావ, మాధుర్మములను తెల్పుటకుద్దేశింపబడినది.

- 'ఉదారాం'. మిక్కిలిచక్కనిది. ఈతికి వెనుకాడనది యని యర్థము.

- 'ఉదారాం' యన శ్రీచక్రగత అధోముఖ శక్తికోణ పంచకము.

తాం - పద్మినీం:

సాయనాచార్యులవారు శరణం - అహం అను పాఠవిభజనను సమ్మతించలేదు.

- కాని పృద్వీధరులు దీనిని సమ్మతించిరి.

అలక్ష్మీ :

- సాగర మథనంలో హాలాహల జననాంతరం. కాళీవల్లభగా సముద్రగర్భం నుండి

'జ్యేష్ఠాదేవి ఉద్భవించింది. ఈమె లక్ష్మీ సహోదరి అయినా దారిద్ర్యదేవతగా మన పురాణాలలో చెప్పబడినది.

ఈమెకు 'అలక్ష్మీ, లశ్రీః' నామాలు కలవు.

- పద్మపురాణం, ఉత్తరఖండం

- ఆధ్యాత్మికముగా అలక్ష్మి అనిన, అరిషడ్వర్గ సమిష్టియే, వీనివలననే మానవాళికి దౌర్భాగ్యం, దుస్థితి.

మే + నశ్యతాం:

- 'త్వత్ ప్రసాదేన మమాలక్ష్మీః నశ్యతున'

- భాగదేయ భూషణం.

నా యొక్క దౌర్భాగ్యము, దుస్థితి నశించుగాక.

తాం వృణే:

- 'శరణ్యేనకుర్వే' - సాయనభాష్యం.

నిన్ను కోరుచున్నాను.

- 'మదాశ్రితజ్యేష్ఠా నిస్సారణాయత్వం ప్రతివరణం కరిష్యే' - పృద్వీధరభాష్యం.

కరతలై శ్చింతామణిమి బిభ్రతీం, నానాదివ్య విభూషణాం చఛజతాం దౌర్భాగ్య సంహారిణీం,

నానాభీష్ఠ వరప్రదాన నిరతాం వందే పరాం దేవతాం ॥

ఆకాశ పద్మాకర చంద్రబింబప్రవోల్లసంతీం పరిపూర్ణ కాంతీం, పద్మస్థితాం పద్మకరాం

ప్రపద్యే లక్ష్మీ, అలక్ష్మీ వినివృత్తయేన్యహం ॥

- భాగదేయ భూషణం.

నామావళి:

24. చంద్రాయై నమః

25. ప్రభాసాయై నమః

26. యశసాయై నమః

27. జ్వలంత్యై నమః

28. దేవజుష్టాయై నమః

29. ఉదారయై నమః

30. తాం పద్మిన్యై నమః

31. పద్మనేమిన్యై నమః

ఋుక్ప్రయోగక్రమము:

శ్రీసూక్తే ప్రధమ వర్గే ప్రజపేత్పంచమీ మృచమ్ ।

మాయాబీజేన దిన్యస్య భక్తి మాం భువనేశ్వరమ్ ॥

అక్షీణ భాసాం చంద్రాభ్యాం జ్వలతీం యశసాశ్రియమ్ ।

ప్రకటార్థము:

శ్రీదేవీ! బిల్వవృక్షము సూర్యతేజస్వియైననీ తపః ఫలము. బిల్వ ఫలములు నీ అనుగ్రహ సిద్ధి వలన సశక్తికములయినవి. ఈ బిల్వ ఫలములు నా అజ్ఞాన నివృత్తిని, అలక్ష్మీ పరిహారమును నాకిచ్చుగాక.

వివరణము:

ఆదిత్యవర్ణే :

- 'సూర్యసమానకాంతే' - పృద్ధీధర భాష్యము.
- 'తరుణార్కవదరుణ వర్ణే' - సౌభాగ్యసంజీవనం, శ్రీమాత సూర్యతేజ స్వరూపిణి, ఆమె ఉద్యత్సూర్య సమప్రభ.
- సౌభాగ్య సంజీవనమున ఈ 'ఆదిత్యవర్ణ' బాలాంబికగా చెప్పబడినది. ఈమె షడక్షర విద్యగా పేర్కొనబడినది.
- 'తను మధ్యాం మహాలక్ష్మీం బాలాత్రిపుర సుందరీం అలక్ష్మీం పరిభూయాథ స మహాలక్ష్మీం స్థిరాంలభేత్' - సౌభాగ్య సంజీవనము.
- ఆదిత్య వర్ణమైన విష్ణు తేజ స్వరూపిణి 'అసావాదిత్యోబ్రహ్మ' - తైత్తరీయోపనిషత్తు ఈమెయె పరబ్రహ్మ స్వరూపిణి.

వనస్పతి:

- వృక్ష - బిల్వః - తపసః - అధిజాతః -
- బిల్వవృక్షము పూలులేకయే ఫలించు వృక్షము. (అపుష్పాః ఫలవంతః). దీనిని జ్ఞాన ప్రదగ, పాపద్యాధినివారకముగా

- బ్రహ్మాండపురాణం.

- ‘కాత్యాయన్యా శమా జాతా బిల్వోలక్ష్మ్యాః కరోభవేత్’

- వామనపురాణం.

శమీవృక్షము కాత్యాయనీ వరోత్పన్నకాకా, బిల్వము లక్ష్మ్యంశమున బుట్టినది.

- ‘అద్భ్యః పృధివీ, పృధివ్యాఓషదయః, ఓషదీభిన్నం, అన్నాత్పురుషః ....’ శృతి.

వివిధ వృక్షములను, గుల్మజాతులను పరాశక్తి విభూతులుగా వర్ణించుచూ, మహర్షులు, వేపచెట్టును శక్తిగ, రావిని త్రిమార్త్యాత్మకముగ, ఆమ్లకిని సరస్వతిగ, తులసిని నారాయణ స్వరూపముగ, ఉమ్మెత్తను పార్వతిగా పూజించిరి.

- బిల్వదళము, త్రిపత్రకూటమి, మధ్యపత్రమున రుద్రుడు, కుడిఎడమల

బ్రహ్మవిష్ణులు నివసింతురని ‘జ్ఞానభైరవతంత్ర’ వచనము.

తస్యఫలాని:

- ‘ప్రసూనాదీనిఫలం’ - పృద్ధీధరభాష్యం.

- ‘ఏకబిల్వ ఫలోహారః సతతం నియతవ్రతః ।
శాంతిం కృత్వా విధానేన జగదంబాప్రసాదతః ॥’

- సౌభాగ్య సంజీవనం.

బిల్వవృక్షసాన్నిధ్యమున, తత్పత్రసంస్పర్శనమున, తత్ఫల భక్షణమున సాధక శరీరమున పరాశక్తి విభూతి విస్తరించును.

బాహా: -

బహిరింద్రియ సంబంధనవములుగ బహిర్గతాలక్ష్మిని భావింపవలెనని

సాయనాచార్యులు, పృద్వీధరులు భావించిరి.

నుదన్తు : -

'అపనుదన్తు' నివారయన్తు' - సాయనభాష్యము.

- అట్టి శ్రీఫలములు దౌర్భాగ్యర్ధమున 'నిరాశ్రయన్తు' అని సౌభాగ్యసంజీవనం వ్యాఖ్యానించినవి.

పరోక్షార్ధము: -

వరివస్యా రహస్య విశేషముగా బిల్వవృక్ష ప్రస్తావనము. అలక్ష్మీ నివారణోపాయము సాధకుడు తెలియుచున్నాడు.

- శ్రీకాముడు ధ్యాన తపోదీక్షానిరతుడై బిల్వవృక్ష మూలమందు ఆసీనుడై, జ్ఞానప్రద, దౌర్భాగ్యతూల వాతూల,పాప, వ్యాధినివారిణి, భవరోగఘ్నియైన బిల్వఫలభక్షణము చేయుచు. ఆదిత్య వర్ణనుపాసింప తనయందు మాయాజనిత అవిద్యను తన్మూల దారిద్ర్యాది బహిర్గతశ్రీని నిర్మూలించమని శ్రీలక్ష్మి నర్థించుచూ చేసిన ప్రార్థన.

ఋక్సంబంధ ఋషిన్యాసాదులు:

ఆనంద - ఋషిః; త్రిష్టప్ - ఛందః; శ్రీమహాలక్ష్మీ - దేవతా. ఐం - బీజం; శ్రీం -

- సౌభాగ్యసంజీవనం.

7. ఉపైతు మాం దేవసఖిః కీర్తిశ్చ మణినాసహ

ప్రాదర్భూతోస్మి రాష్ట్రేస్మిన్ కీర్తిం మృద్ధిం దదాతుమే ॥

దేవసఖః - మణినాసహ ఉపైతు - రాష్ట్రేస్మిన్ - ప్రారుర్భూతోస్మి - కీర్తిం - బుద్ధిం - దదాతు - మే.

ప్రకటార్ధము:

ఈ భూమిపై పుట్టిన నాకు యశస్సును, ఐశ్వర్యమును కలుగజేయు యశోభిమాని, చింతామణి సహితుడైన దేవమిత్రుడగు కుబేరుడు నా దరిజేరు గాక.

వివరణము:

దేవసఖః : -

'దేవశబ్దో మహాదేవరుద్రః కుబేరః త్ర్యంబకసఖః'

- అణ్ణవల్లి వ్యాఖ్య.

దేవసఖుడన శివసఖుడైన కుబేరుడే, ఈయన శివానుగ్రహము నవనిధులు బడసి, ఉదీచ్య దిశకు అధిపతిగా నున్నాడు.

-'శివార్ధంతు మహాలక్ష్మీ కుబేరస్యావస్థితా'

- ఈశాన సంహిత.

శివసంకల్పమున కుబేరుడు నవ నిధ్యాత్మకమైన శ్రీలక్ష్మిని కల్గి, శ్రీకాముకులకు లక్ష్మిని బంచ కౌబేర దిశనాశ్రయించి యుండునని 'ఈశాన సంహితా' వచనము. దేవసఖఃయన

అప్సరసా, కౌస్తుంభ, చంద్ర, సుధ, ఇత్యాదుల యందు 'చింతామణి' యొకటి. ఇవి అన్నియు శ్రీలక్ష్మి శక్తులే. 'శ్రీయమేవోపజీవన్తి' అని 'సౌరసంహిత' 'అణ్ణవల్లి' వ్యాఖ్యలలో గలదు.

- 'ధారణాత్వాపాలక్ష్మీ వినాశనం'

  - రాజవల్లభం.

- సాయనులు, మణియన కుబేరకోశాధ్యక్ష మణిభద్రసంకేతమనిరి.

- 'మణి' శబ్దోపలక్షణమున సుర్ణ, ధనధాన్యాదులు గ్రాహ్యములు కాగా, 'మణినాసహః' యన సువర్ణ, ధన, ధాన్యములతో కూడినదని యర్థము.

- శ్రీవిద్యాపరముగా, 'సతం మణి మవిందత్'

  - అరణోపనిషత్.

ఉపైతు :

- ఉప + ఏతు - దగ్గరకురమ్ము, కటాక్షింపుము.

రాష్ట్రేస్మిన్ :

- 'జనపదే' - సాయనభాష్యము.

- 'మర్త్యలోకే' - పృధ్వీధర భాష్యము.

- 'భూమండలే' - శ్రీగుణరత్నకోశం

- అస్మిన్ + రాష్ట్రే - ఈ మనుజలోకమున

ప్రాదుర్భూతోస్మి :

గ్రహించి, అట్టి కార్యా చరణమును బహిష్కరితునని ప్రతిన బూని 'శం'రూపమోద ప్రమోదములను సాధకుడు పేక్షించును.'శృతిప్రతిపాదిత ప్రార్ధనల యందు 'ఋతం వధిష్యామి, సత్యం వదిష్యామి' యను ప్రతినల యర్ధమిరియే.

- ' సాధకుడు ప్రథమమున ధర్మకార్యాచరణదీక్షితుడు కావలెను, అనృత మనస్సే షడ్వర్గముల కాలవాలమని, క్రోధ షట్కము దూరము కావలెనన్న ఆచారము సత్యసమ్మిశ్రితము కావలెను.

-'త్వదుపాసనకోమం యస్మా దస్మిన్ రాష్ట్రే మర్త్యలోకే జాతోస్మి, తస్మాదహం మానవజన్మ సాధారణానా నుపాపత్తిం అసహమానః త్వంప్రార్ధయే''

- అణ్ణవల్లీవ్యాఖ్య.

ఋక్సంబంధ ఋషిన్యాసాదికము:

కుబేర - ఋషిః; అనుష్టుప్ - ఛందః; శ్రీమహాలక్ష్మీర్దేవతా ।

ఉంశ్రీం - బీజం; మంబూం - శక్తిః; శ్రీంక్లీం - కీలకం.

- జపేవినియోగః

ధ్యానం:

రాజరాజేశ్వరీం లక్ష్మీం వరదాం మణిమాలినీం
దేవీం దేవప్రియాం కీర్తిం వందే కామ్యార్ధసిద్ధయే ॥

- శ్రీరత్నకోశం.

సప్రవాళాక్షమాలాక స్త్రిసంధ్యం నియతోబషేత్ ।

ధూపయే ద్యక్ష ధూపైశ్చ ఘృతదీపై శ్చభాయేత్ ॥

ద్రాక్షా ఫలంచ ఖర్జూరం రంభాక్షీరేక్షు సంయుతమ్ ।

మ ధ్వాజ్య దాడిమీ చూత నారికేళాం త్సమర్పయేత్ ॥

సురాసినీ స్సమభ్యర్చ్య స్తు త్వాన్యైస్తోత్రపాదకైః ।

హుత్వా పామార్గసమిధో ఘృతాహుతి పురస్సరాః ॥

కట్వామ్ల లవణాదిని త్యక్త్వానియత భుగ్వ్రత్ ।

సార్ధద్వివత్స రే సిద్ధి ప్రాప్తు యాన్నాత్రసంశయః ॥

- శ్రీరత్నకోశం.

8. క్షుత్పిపాసామలాం జ్యేష్ఠా మలక్ష్మీం నాశయామ్యహమ్ ।

అభూతి మసమృద్ధించ సర్వాన్నిర్ణుద మే గృహాత్ ॥

క్షుత్పిపాసామలాం - జ్యేష్ఠాం - అలక్ష్మీం -నాశయామ్యహం - ఆభూతిం - అసమృద్ధిం(చ) - సర్వాన్ - నిర్ణుద - మేగృహాత్ ॥

ప్రకటార్థము:

శ్రీమాతా! ఆకలిదప్పికల వంటి మలినములను, అలక్ష్మిని, నేను నశింపజేయుదును. తల్లీ! నా యింటి నుండి అనైశ్వర్యమును, అసమృద్ధిని నీవు తొలగింపుము.

వివరణము:

క్షుత్పిపాసామలాం :

అభూతిం - అసమృద్ధిం:

- సాయనులు 'అభూతి'ని అసంభూతిగా వర్ణించిరి.
- పృధ్వీధరులు - అనైశ్వర్యమనిరి.

  అనైశ్వర్యమన ఈశ్వర భావలోపము. సదసద్వివేకము లేకపోవుటయే దారిద్ర్యము ఆత్మానాత్మ వివేక శూన్యునికి 'సోహంభావ'మబ్బదు.
- అసమృద్ధియన అనభివృద్ధి - సాయనభాష్యము.

  దీనినే భోగ్యవృద్ధిరాహిత్యముగా పృద్వీధరలు వర్ణించిరి.
- అసంమృద్ధియన అప్రాకృత శక్తి హీనత. అణిమాద్యష్ట సిద్ధులే అప్రాకృతశక్తులు.

స్కాందపురాణమున నీ శక్తుల వివరణము ఈ విధముగా కలదు.

- 1. ఆనందము సదా స్వయంకృతముగా వృద్ధిచెందుట

2. ద్వందాతీతము (సుఖదుఖములకతీతము)

3. గొప్ప, తక్కువయను ఖేదము బుద్ధిలోపము

4. స్వస్థతాస్వతలయందు సమదృష్టి

5. బలకాంతుల యున్నతి

6. స్వేచ్ఛావృత్తి (ఆత్మేచ్ఛా వవసేయతాం)

7. ధ్యానయోగ అభివృద్ధి

8. భవసుఖములను వీడి, సుఖాపేక్షారహితుడై వీలున్న చోటనే విశ్రమిచుస్థితి.

ముముక్షుత్వము లనెడి సాధన చతుష్టయ సముపార్జనముననే సాధకునకు బ్రహ్మాత్మైక్య స్వరూపసిద్ధి కలుగును. పశుత్వ దృక్పథము నుండి యుద్భవించే జ్ఞానలబ్ధికై అన్వేషించు సాధకునందు, ఈశ్వరానుగ్రహరూపమున కల్గు అష్టసిద్ధి, నవవిధాత్మక వికసనవేం, అప్రాకృత దివ్యశక్తి లబ్ధి, శివోహంభావసిద్ధి. అభూతినాశక హేతువైన సౌభాగ్య విద్యాప్రాప్తియే ఇచట సాధక సంకల్పము.

ఋక్సంబంధ ఋష్యాదిన్యాసము:

మహావిష్ణు: - ఋషిః; అనుష్టుప్ - చ్ఛందః; సర్వైశ్వర్యకారిణి. శ్రీ మహాలక్ష్మీర్దేవతా ।

క్షుం - బీజం; హాం - శక్తిః; శ్రీం - కీలకం

- శ్రీమహాలక్ష్మీప్రసాదసిద్ధ్యర్థేజపే వినియోగః ॥

ధ్యానం:

అజ్ఞాన పావక తమస్తిత తీవ్రరశ్మిం
దౌర్భాగ్య భూధర విజారణ వజ్రమీడే ।
రోగార్తి ఘోర ఫణి మర్దన పక్షిరాజం
లక్ష్మీ పదద్వయ మనర్ధహరం సుఖార్థీ ॥
ఖడ్గం సవాత చక్రంచ కమలం వరమేవచ ।
కరైశ్చతుర్భి ర్బిభ్రాణాం ధ్యాయేచ్చంద్రాననాంశ్రియమే ॥

- లక్ష్మీ యామతం

గంధద్వారాం: -

ఘ్రాణగ్రాహ్యగుణాః - సాయనభాష్యము.

గంధలక్షణ సంపన్నమైనది భూమి. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములతో గంధతన్మాత్ర భూభూత లక్షణము.

- 'గంధవతం పృధ్వీరూపాం' - పృధ్వీధరభాష్యము.
- గంధద్వారమనగా సువాసనలకు దారి. పూర్వపుణ్య వాసనలు తన్ను ప్రవేశించు ద్వారముగా గలది.

దురాధర్షాం: -

తేనాపి ధర్షితుం అశక్యం - సాయనభాష్యం.

భూమి భేదింపనలవికానిది.

- 'దుస్సహం' - పృధ్వీధరభాష్యం.

సర్వప్రాణులకామె ఆధారభూత, క్షమాగుణ సంపన్నగా ఆమె 'దురాధర్ష'

- తన్నుపాసింపని వారికి దుర్లభం -శ్రీగుణరత్నకోశం.
- శ్రీ లలితా సహస్ర నామాంతర్గతమైన 'దురారాధ్యా' నామము 'దురాధర్షం'గా వ్యాఖ్యానింపదగినది. సత్యగుణ సంపన్నులుగా, పూర్వపుణ్య వాసనారహితులైన చపలచిత్తులకీమె అలభ్యం'

నిత్యపుష్టాం: -

పుష్టి యన సమృద్ధి. భూమి యందలి సమృద్ధి లక్షణము వలలనే సర్వప్రాణుల కామె ఆధారభూత, స్థితకీర్తిగా కొనియాడబడినది.

ఈశ్వరీం - సర్వభూతానాం:

- ‘అధిష్ఠాత్రిం, ఆధారభూతాం సమస్తప్రాణినాం’ - సాయనభాష్యం.

సమస్త చరాచర జీవులకీమె అధిష్ఠాత్రి. ఆధారభూత.

- ‘నియామికాం’ - పృధ్వీధరభాష్యం.

సమస్తప్రాణకోటిని శాశించునది.

- ఈమె విష్ణుశక్తి, సమస్వాతంత్ర్య.- శ్రీగుణరత్నకోశము.

- సర్వభూపతిగా నీమె ‘సర్వానుల్లంఘ్యశాసన’

తాం : -

తత్పదలక్ష్యార్ధగా సుప్రసిద్ధ.

ఇహ : -

ఇక్కడ ‘అస్మిన్‌దేశే’ - సాయనభాష్యం.

- ‘ఇహసర్వసమృద్ధిం, పరత్రనిరతిశయానందం’ - పృధ్వీధరభాష్యం.

ఇహపర సమృద్ధి సూచకము.

ఉపహ్వాయే :

‘మత్సమీపం ప్రత్యాగచ్ఛే త్యావాహనంకరోమి’ - పృధ్వీధరభాష్యము.

నాకొరకై, నాసమీపమునకు రమ్మని ఆశ్రయించుచున్నాను.

శ్రియం : -

మహావిష్ణుః - ఋషిః; అనుష్టుప్ - చ్ఛందః; శ్రీమహాలక్ష్మీర్దేవతాః
; 'గం' - బీజం; హ్రీం - శక్తిః; శ్రీం - కీలకం.
- జపేవినియోగః

ధ్యానం:

కల్పాదోః పాదమూలే ధృతకనక నిభాచారు సింహాసనస్థాం, హస్తై
పద్మౌ వరద మభయం ధారయంతీంచమాలాం నానాభూషాం
శువేషాం మణిమకుటధరాం దివ్యగంధానులేపాం ధ్యాయే
త్సంపూర్ణ కామప్రద కరకమలాం కంబుకంఠీంబుదాబ్జె, ॥
గోవిందానుగతాం ధ్యాత్వాసురభిం సస్యమాలినీం । పృదులాం
ప్రాణినామీశాం దుర్ధర్షాం శ్రియదుర్భయెతే ॥ -
వైఖానసవిద్య.

భూలక్ష్మి కృషిఫలమునకు, ధన ధాన్యపశుసమృద్ధికి, మహత్వ
ప్రభుత్వ సిద్ధికీ రూపవమున వైఖానసవిద్యయందు
ధ్యానింపబడుచున్నది.

నామావళి:

35. గంధద్వారాయై నమః
36. దురాధర్షాయై నమః
37. నిత్యపుష్టాయై నమః
38. కరీషిణ్యై నమః
39. ఈశ్వర్యై నమః

మనసః కామం : -

కామమన్న కోరిక, మనసః కామమన్న మనోవాంచా (మనోరథం - సాయనభాష్యం) మనోవాంఛలలో అత్యున్నతమైనది.

'సాయుజ్యముక్తి' అది శ్రీదేవి యుపాసనవలన కలుగును.

ఆకూతిం : -

'సమానీవ ఆకూతి' - ఋగ్వేదము.

- ఆకూతియన మనః సంకల్పము. కాలక్రమమున అది మనోవాంఛితమయినది.

సంకల్పం - సాయనభాష్యం.

సంతోషం - పృధ్వీధరభాష్యం

- కామకూతములనిన ధర్మార్ధకామముల కుపలక్షణములు.

- అధర్వవేదమున 'ఆకూతి' మనుస్వయంభువ, శతరూపల పుత్రిక.

- అధర్వణవేదం (6.13.13.12)

పృధుషేణుని భార్య, సంకల్పాభిమాని దేవతగా ధ్యానింపబడినది.

వాచస్సత్యం :

'వాగింద్రియాస్వయాదార్ద్యం' - సాయనభాష్యం.

- 'వచసాయధార్ధతాం' - పృధ్వీధరభాష్యం.

- ‘అహమన్న మహమన్న మహమన్నం’ - తైత్తరీయ ఉపనిషద్.

అన్న స్వరూప పరమాత్మ జ్ఞానమును.

అశీమహి : -

నేను పొందెదను - సాయనభాష్యము.

శ్రీ : -

‘సంపత్తును’ - సాయనభాష్యము.

- ‘యస్యాః సకాశాత్వయంలభేమహి తాదృశీం శ్రీలక్ష్మీః’ - పృధ్వీధరభాష్యము.

ఎవని యనుగ్రహము వలన సకలైశ్వర్యములు ప్రాప్తించునో.

యశ : -

సాయన, పృధ్వీధరు లిర్వురును ‘కీర్తి’ అని నిర్వచించిరి.

- శ్రీసూక్త భాష్యకార్యులైన ‘నంజియర్’ వర్యులు, దీనిని ‘అన్యస్యయశీః’ అని వ్యాఖ్యానించిరి. వీరి నిర్వచనామనుసారము అన్నమన త్రైగుణ్య,

షడ్గుణోత్తమమైనది, జ్ఞాన, బల, ఐశ్వర్య, వీర్య, తేజో, శక్తులు షడ్విధైశ్వర్యములు. ‘యశః’ యన షడ్విధైశ్వర్యవృద్ధి.

- యశస్సన్న కీర్తి, ముఖ్యముగా శుద్ధ జ్ఞానోపాసనమున జ్ఞానలబ్ధి బడసి, ఎందరకో జ్ఞాన దానము చేసెనన్న కీర్తి.

-‘ఆచార్యాయ ప్రియం ధనమా హృత్య ప్రజాతంతుం మావ్యవచ్ఛేత్సిః’

- తైత్తరీయుపనిషత్.

విశేషమే ఈ ఋక్కు.

ఋక్సంబంధ న్యాసాదికము:

కామ - ఋషిః; అనుష్టుప్ - చ్ఛందః; శ్రీమహాలక్ష్మీర్దేవా మం. బీజం; సం - శక్తిః; శ్రీ - కీలకం. - మమ శ్రీమహాలక్ష్మీ ప్రసాద సిద్ధ్యర్ధే జపేవినియోగః

ఓం, ఐం, లం, వం, శ్రీం, ఇతిపల్లవన్యాసః

ధ్యానం:

'తాం ధ్యాయే త్సత్యసంకల్పాం లక్ష్మీం క్షీరౌదనప్రియాం ఖ్యాతాం సర్వేషు భూతేషు తత్వజ్ఞాన బలక్రియామ్'

కాంతాం కాంచన సన్నిభాం ద్వినయనాం కల్హారమాలవతం కస్తూరీ తిలకాం కరైశ్చ కమలే కాంతేన ముక్తావళీం - శేషాశేష విశేష భూషణ రతాం సంబిభ్ర తీం కణ్ణలాం పద్మాక్షీం భజ సర్వ దాఖిలషిత ప్రాప్త్యై సమృద్ధాత్రియై॥

- మంత్రకల్పార్ణవము.

నామావళి:

40. మనసఃకామాయై నమః
41. వాచాకూత్యై నమః
42. సత్యాయై నమః
43. పశూనాం రూపాయై నమః
44. అన్నస్య యశసే నమః

- మాధవసూరి విరచిత 'శ్రీసూక్తభాష్యానుసాదిరము; కర్దముడు ఒక ఋషి. శ్రీమాతను తనయగా బడయుటకు తపమాచరింప శ్రీ మహాలక్ష్మి యాతని తనయ యయ్యెను. ఈ ఉదంతము విష్ణు పురాణము నందు కలదు.
- 'ఆనంద, చిక్లిత, కర్దమ, ఋషులను, శ్రీలక్ష్మి మానస పుత్రులుగా విష్ణుపురాణము వర్ణించినది. కర్దమ ప్రజాపతి శ్రీవిద్యా సంతతియందు ప్రథముడు.
- 'కరోతిఇతికర్దము' సృష్టి చేయువాడు కర్దముడు. కర్దమ ప్రజాపతి శ్రీమాతనుపాసించి, సిద్ధుడై సృష్టి కార్యమందు నిమగ్నుడైనాడు. ఇతడు శ్రీవిద్యామంత్రద్రష్ట.

ప్రజాభూత : -

'ప్రకృష్ట మపత్యం యస్యాః సా, సుపుత్రవతీ ఇలిఅర్థః' - సాయనభాష్యము.

- 'పుత్రవతీజాతా' - పృధ్వీధరభాష్యము.

కర్దీమ ప్రజాపతిని పుత్రినిగ పొందిన కర్దమ పుత్రి శ్రీలక్ష్మి.

మయి : -

మదీయగృహే - సాయనభాష్యము.

నాయందు, నా గృహమందు.

సంభవ: -

'సంవసయ' - సాయనభాష్యము.

ఎల్లప్పుడు నివసించుము.

- 'పద్మరచితమాలాధారిణి' - పృథ్వీధరభాష్యము
- సాధక సూక్ష్మదేహమందలి కులపద్మములతో నిండినదిగాన 'పద్మమాలిని'
- కమలమాల 'ప్రకృతి' సంకేతమని శ్రీ సూక్త భాష్యకారులైన 'నంజీయర్' వచనము.

పరోక్షార్థము: -

సాధకుడు శ్రీమంత్ర ద్రష్టయగు కర్దమమునిని శిరోభాగమున న్యసింప 'బ్రహ్మైవాహమస్మి'యను భావనాగమ్మప్రాప్తినొందుట.

- కర్దమ ప్రసాదము గోరుచు తనకుల పద్మమున కుండలిన్యుత్థాపనము గావించి,

తనకుల మండల మందు శ్రీలక్ష్మి నివసింప జేయుమని, షడ్విధైక స్థితియందు తనను నిలుపు జేయమని చేయు ప్రార్థన ఈ ఋక్కు.

ఋక్సంబంధ ఋషిన్యాసాదికము:

కర్దమ - ఋషిః; అనుష్టుప్ - ఛందః; శ్రీమహాలక్ష్మీర్దేవత.

కం - బీజం; వం - శక్తిః, శ్రీం - కీలకం - జపేవినియోగః

వం - శ్రీం - వం - ఇతిన్యాసః

ధ్యానం:

సవత్సా గౌరివప్రీతా కర్దమేన తథేందిరా ।

కళ్యాణీ మద్గృహే నిత్యం నివసే త్పద్మమాలినీం

వివరణము:

ఆపః :        -

'యదతే ఆప ఏవాసనద్భ్యః మభూజ్జగత్' - సూక్తార్థసంగ్రహం.

జగదుత్పత్తికి కారణములుదకములే; అనగా ఉదకాభిమానదేవతలే. 'అభిమానిన్యో దేవతాః - సాయనభాష్యం.

జలము రేతోరూపమున సమస్తప్రాణుల దేహమునకు మూలకారణమగు చున్నది.

ఉదకము చేత ప్రాణులకు ఆప్యాయనము కలుగుచున్నది.

'ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వాభూతాన్యాపః ప్రాణావాఆపః పశ్వ ఆపోన్న మాపోమృత రూపస్సమ్రాడాపో విరాడాప స్స్వరాడాపశ్చన్ధాగ్ షాయపో జ్యోతగ్ంష్యాపోయ జూగ్ంష్యాప స్సత్యమాప స్సర్వాదేవతా ఆపో భూర్భువస్సువరాప ఓం'

- నారాయణప్రశ్న.

బ్రహ్మాండ దేహుడగు విరాట్పురుషుడు జలములే. అవ్యాకృతాభిమనియగు ఈశ్వరుడును. గాయత్ర్యాది ఛందస్సులు. ఆదిత్యాదిజ్యోతిస్సులు, యజుర్మంత్రములు, సత్యము, ఇంద్రాదిదేవతలు, భూర్భువస్సువర్లోకములు అన్నియు జలమునకు సంబంధించినవియే. ఇవి అన్నియు మూలకారణ పరమాత్మ ప్రతిపాదితములు.

- శ్రీవిద్యమంత్రద్రష్ట చిక్లీతుడు. 'కా'దివిద్యాదాత. 'కామోఋషిః' యని న్యాస జపమందు గౌరవింపబడువాడు.
- ప్రథమ పురుషార్థత్రయముగోరువారు. మన్మథఋషిని 'కు' దివిద్యాద్రష్టగా గ్రహింతురు.

మోక్షార్థులుమాత్రము 'ఆనందభైరవఋషిని న్యాసమున జపింతురు. ఆనంద మన్మథ పదములు శివపరములే.

వసమేగృహే: -

నా ఇంటనుండుము. లేక నాయందుండుము.

చ : -

మరియు

దేవీం : -

ప్రకాశమున

మాతరంశ్రియం:

- జ్ఞానానందస్వరూపిణి యగు శ్రీలక్ష్మి 'మాతా'యను సంజ్ఞగల 'శీం' బీజముచే నుపాసింపబడును.
- 'శ్రీర్మారమాచకమలామాతాలక్ష్మీశ్చమంగళా'

  - విశ్వకోశము.

ని + వాసయ :

- సంవాసయ - సాయనభాష్యము.
- చిక్లీతానుగ్రహమున, శ్రీమాత సాధకుని కుబిల కుండలమున

'ధ్యాయేత్కల్పతరోర్మూలే రత్నసింహాసనేస్థితాం
పద్మద్వయధరాం పద్మాం వరదాభయ ధారిణీం ।
సర్వరత్న విచిత్రాం గీం రక్త శ్రీ పాదపీఠికాం ॥

- సూక్తార్థసంగ్రహం.

ఋక్ప్రయోగక్రమ:

యదగ్రే అపవాసన్ అద్భ్యస్సర్వమభూజ్జగత్ ।
నారుస్తా అయనంయస్య సహి నారాయణ పరః ॥
సూతే వరాంశ్చయా ఆపస్తాయ దప్యాహనం హరేః ।
తస్య స్వాభావికీ శక్తిర్దేవీ నారాయణీ స్మృతా ॥
అద్భ్యో హి పృధివీజాతా అగ్ని రప్యం బ్భవస్తదా ।
వాయు రర్కోహ్యాపాంవత్స శ్చంద్ర మాస్సర్వమప్యథ ॥
జీవం జీవరసం దివ్యమమృతం జలముచ్యతే ।
జాయతేలీయతే యత్రజగత్తజల మరీతిమ్ ॥
తజ్జలానితి శాంతాత్మాచితం జలముపాసతే ।
తస్మాత్సర్వ నిదానానా మపాంప్ర ష్టృత్వముచ్యతే ॥
అప్సుప్రతి ష్ఠిత స్నేహః తేనైవ పరమాణవః ।
జగద్భావాయ సంబద్ధాస్తద్ధా నౌస్యాజ్జగలయః ॥
తస్మా దుపాసకోదేవీంప్రార్ధయే దప్స్య రూపిణీమ్ ।
భోగ్య ద్రవ్యాణి సర్వాణి సర్వాణి మమస్నిగ్ధా ఏమాతృకా ॥
సృజతు శ్రీరపాందేవీ భోగభాహయ భామినీ ।

13. ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం పిఙ్గలాం పద్మమాలినీం ।

చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ॥

జాతవేద - లక్ష్మీం - మ - ఆవహ - ఆర్రాం - పుష్కరిణీం - పుష్టిం - పింగళాం - పద్మమాలినీం - చంద్రాం - హిరణ్మయీం.

ప్రకటార్ధము:

దయార్ద్రమైన శ్రీలక్ష్మి, సర్వప్రపంచస్థితి కర్త్రిగా, గోరోచనపువర్ణము గలదియై, సువర్ణ మాలలను ధరించి, సువర్ణ రూపముతో, చంద్రకాంతితో శోభిల్లు శ్రీలక్ష్మిని నన్ను అనుగ్రహింపుమని, జాతవేదుదా, పిలువుము.

వివరణము:

జాతవేద :

యజ్ఞపురుషుడా!

లక్ష్మీం :

శ్రీలక్ష్మిని

మఆవహ :

మ+ఆవహ - నా కొరకు పిలువుము.

ఆర్ద్రాం :

సుకుమారి, దయా స్వభావమును వర్ణింప ఈ పదము వినియోగింపబడును.

'ఆశా, ప్రీతి' నామక పయోధార 'తృప్త్యా'త్మకమని వర్ణించిరి.

- 'పుష్కరః శివః' పుష్కరిణీంయన రుద్రరూపయజ్ఞ పురుషుని శక్తి.
- 'పుష్కర'మన 'ఆకాశము'. చిదాకాశ, భూతాకాశము నుండి వ్యాపించి, తత్స్వరూపయైనట్టిది.
- జ్యోతిష్య శాస్త్రమందు అరుదైన సంయోగమొకటి 'పుష్కరయోగము'కలదు. అ ట ి ్ట సుయోగమున అర్చింపబడునది శ్రీలక్ష్మి. (సూర్యుడు విశాఖ యందు

చంద్రుడు కృత్తికానక్షత్ర మందుండు కాలము)

- పద్మపురాణము.

- 'పుష్కర' మనిన భూస్వరూపయైనది.

పుష్టిం :

పుష్ - పోషణే యనుధాతునుండి కల్గినది పదము. పుష్టియనిన వృద్ధి.

'పుష్ట్యభిమానిని' - సాయనభాష్యము.

- 'యాదేవీ సర్వభూతేషు పుష్టిరూపేణ సంస్థితా' - మార్కండేయ పురాణము.
- పృధ్వీధరులు, శ్రీ సూక్త భాష్యకారులైన నంజీయర్ ఈమెను పోషణకరిగా వ్యాఖ్యానించిరి.

పిఙ్గళాం :

పెక్కు నామములతో భాసిల్లు శివశక్త్యైక్యరూపిణి జాతవేద´రూపకుండల్యగ్ని ఉద్ధాపనముననే ఈ ఋతంభరా, సత్యంభరా ప్రజ్ఞాసిద్ధి.

ఋక్సంబంధ ఋషిన్యాసాదులు:

జాతవేద - ఋషిః; అనుష్టుప్ - చ్ఛందః; శ్రీమహాలక్ష్మీర్దేవతా.

ఆంబీజం, స్వాహా శక్తిః శ్రీం - కీలకం.

- జపేవినియోగః.

ధ్యానం :

నమోస్తు తుభ్యంచిక్లీత శ్రీదేవ్యైచ నమో నమః ।

ధ్యాయేత్కల్ప తరోర్మూలే రత్నసింహాసనే స్థితాం .

పద్మద్వయాధరాం పద్మాం వరదా భయధారిణీ ।

సర్వరత్న విచిత్రాంగీం రక్తశ్రీపాద పీఠికాం

హేమదండ సితచ్ఛత్ర చాబరిద్వయ వీజితాం ॥

- సూక్తార్థసంగ్రహం.

నామావళి:

48. పుష్కరిణ్యై నమః

49. పుష్ట్యై నమః

50. పింగళాయై నమః

14. ఆర్ద్రాం యః కరణీం యష్టిం సువర్ణాం హేమమాలినీం ।

'దేవేశీ, దండనీతిస్థా' - నామ సహస్రము.

- 'దండరూపాం' అని సాయనులు వ్యాఖ్యానించిరి.
- 'యష్టి' అనిన దారమువలెసన్ననైనది అని అర్థము.
- 'తదంతర్గతం, బ్రహ్మరంధ్రం, సుసూక్ష్మం, మృణాలాంతరాలొల్లి సద్యష్టితుల్యం'

  - త్రిపురాసారము - శ్రీనాగభట్టు.

- యష్టి శబ్దము 'తంతు' అను అర్దమందే చెప్పబడినది. సుషుమ్నా సంచారమున, తామరతూటిదారమువలె సన్ననై 'బిసతంతు తనీయసీ' అనునామ విశేషముతో విలసిల్లునదామె.

సువర్ణాం :

- శోభన వర్ణాం - సాయనభాష్యము.
- 'రుక్మరూపిణీ, రుక్మిణీం' - సాయనభాష్యము.
- వరవరదయై శ్రేష్టముక్తి ప్రదాత్రిగా భక్తులననుగ్రహించునదీమె అని శ్రీ సూక్త భాష్యమున కలదు.

హేమమాలినీం :

- 'హేమమాలావతీం' - సాయనభాష్యము.

  సువర్ణస్రజాలంకృతురాలు.
- 'సువర్ణోత్పల మాలాధారిణి' - పృధ్వీధరభాష్యము.
- ఆదిత్యాది నవగ్రహమండలముచే ప్రదక్షిణము చేయబడు 'మేరుశృంగము' హేమవర్ణయుతము.

- జపేవినియోగః

ధ్యానం :

పద్మం మణి మయం కుంభం ఇక్షు చాపంచ బిభతీం ।

పుష్ప బాణాన్మహాలక్ష్మీ ధ్యాయేత్ రాజ్యప్రదాయినీం ॥

- శ్రీతత్వం.

నామావళి :

51. యష్ట్యై నమః

52. సువర్ణాయై నమః

53. హేమమాలిన్యై నమః

54. సూర్యాయై నమః

బుుక్ప్రయోగక్రమము:

మమకారో మదశ్చేతి వర్తతే పార్శ్వయోర్ధ్వయోః

దేవతే గజ రూపిణ్యౌశ్రీదేవీ మభిషించతః ॥

తమోశ్శుండాగ్రయోర్భాత ఆశాప్రీత్యాహ్వయా వుభౌ ।

సువర్ణకలశా తాభ్యాంప్తి పూర్ణాంభసాన్వహం ॥

హృత్పద్మవాసినీదేవీ చిద్రుపిణ్యభిషిచ్యతే ।

దేహే గృహాత్మకే తిష్ఠే త్సహానందేన విష్ణునా ॥

పతావాన్గజి లక్ష్మ్యాస్తు విభూతే ర్విస్తరో ధృవః ।

తాంస్మరే దభిషే కుర్ద్రాం పుష్టిదాం పుష్టిరూపిణీం ॥

రుక్మభాం స్వప్న ధీగమ్యాం సువర్ణాం స్వర్ణమాలినీం ।

పూర్ణానందప్రతిష్ఠాంచకీర్తిం భోగం మహర్దనం ॥

ప్రాప్యాంతే చంద్ర సాయుజ్యం ప్రాప్నోత్యేవనసంశయః ॥

- శ్రీతత్వము.

15. తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీం ।

యస్యాం హిరణ్యం ప్రభూతంగావో దాస్యోశ్వాన్ విందేయం పురుషానహం ॥

జాతవేద - తాం - మ - ఆవహ - లక్ష్మీం - అనపగామినీమ్ - యశ్యాం - హిరణ్యం - ప్రభూతాం - గావః - దాస్యః - అశ్వాన్ - పురూషాన్ - విందేయం

ప్రత్యక్షార్ధము:

ఓ జాతవేదుడా! ఎవరి ప్రసన్నత వలన నాకు శ్రీ,పశు,దాసీ,అశ్వ,పుత్ర, మిత్ర, కళత్రాది బహుజన ప్రాప్తికలుగునో, ఆ శ్రీలక్ష్మిని నాకొరకు ఆహ్వానింపుము.

వివరణము:

జాతవేద - తాం - మ - ఆవహ - లక్ష్మీం - అనపగామినీం.:

- ముందు ఋక్కులందు వివరించినటులే, వీటి వివరణము గ్రహించునది.

యస్యాం :

- 'యస్యాం లక్ష్మ్యాం ఆగతాయాం సత్యాం' - పృధ్వీధరభాష్యము.

హిరణ్యము :

- హిరణ్యమన బంగారము తత్సంబంధసంపద

- 'సువర్ణఆత్మనాభవతి'- శృతి.

- ‘పుత్రమిత్ర కళత్రాదీవి’ - పృథ్వీధరభాష్యము.

  సకుటాంబ సపరివార సమేతము.

విందేయం :

- ‘అహంలభేయం’ - పృథ్వీధరభాష్యము.

  నాకు లభించుగాక.

పరోక్షార్ధము :

- మంత్రకల్పార్ణవమున నీ ఋక్కు ‘ఐహిక సర్వకామప్రదగా’ వర్ణించబడినది. ఈ ఋగుపాసనచే సాధకుడు సకల కామనాసిద్ధిని బడయను. శ్రీదేవి ‘భక్తిమత్కల్పలతిక’గాన శ్రీకామునకు మహాదైశ్వర్యముల నిచ్చికడకు శివ - శక్తి సామరస్య రూపానంద రసము నభిషేకించును.

ఋక్సంబంధ ఋషివ్యాసాదులు:

అస్యశ్రీసూక్త పంచదశ్యా ఋచః కుబేర ఋషిః । ప్రస్తారపంక్తిశ్ఛదః ।

శ్రీమహాలక్ష్మిర్దేవతా । హ్రీం - బీజం, శ్రీం - శక్తిః, హ్రీం - కీలకం.

సర్వకామనాసిద్ధి వినియోగంః.

ధ్యానం:

ధ్యాయే ల్లక్ష్మీం ప్రహసిత ముఖీం రాజ్య సింహాసనస్థాం

ముద్రాశక్తిం సకల వినుతాం సర్వసంసేవ్యమానాం

ఆగ్నే పూజ్యాం అఖిల జననీం హేమవర్ణాం హిరణ్యాం

# అనుబంధ మంత్రాణి

## (ఫలశృతి)

1. య శుచిః ప్రయతోభూత్వా జుహుయా రాజ్య యన్వహం ।

శ్రియః పంశదశర్చంచ శ్రీకామ సతతం జపేత్ ॥

- సౌభాగ్యలక్ష్మి రూపక బ్రహ్మము నపేక్షించు శ్రీకాముడు, బాహ్యాంభ్యంతరశుచియై, ప్రతినిత్యము, ఉపాత్తదురితక్షయము ద్వారా శ్రీలక్ష్మి ప్రీతి కొరకు ఈ పంచదశీ ఋక్కులతో వైదికాగ్ని యందు ఆజ్యాహుతులనీయవలయును.

- సాధకుడు, శ్రీకాముడై, సంకల్పించి, తన ఆధార కమలమున, సదా ప్రజ్వలించు కుండల్యగ్నిని స్థాపనమొనర్చి, సుషుమ్నావర్తియైన శ్రీలక్ష్మి నుద్దేశించి పంచదశిఋక్కలతో నాహుతినీయదగును. అద్వైతసిద్ధికి మనో సంకల్పములైన నానావిధ ద్వైత వికల్పములు, భేదవాసనలను, రాజ్య భావనమున కుండల్యగ్ని యందు విలాపమొనర్చి, శివశక్తి సామరస్య రూపానంద రససిద్ధికై అంతర్యజన మొనరించును.

'అహంత్వం అస్తినాస్తి కర్తవ్య మకర్తవ్య ముపాసితవ్య

మితివికల్ప నానా మాత్మాని విలాపనం హోమః ॥ - భావనోపనిషత్తు.

2. ఆనందః కర్పమశ్చైవ చిక్లీత ఇతి విశృతాః

ఋషయస్తే త్రయః ప్రోక్తాః స్వయం శ్రీదేవిదేవతా ॥

- ఆనంద, కర్దమ, చిక్లీతులను ఋషిత్రయము శ్రీదేవిమానస పుత్రులు.

- సంపద బహువిధములు, తపోధన, విద్యాధన, మానధన, అభిమానధనములు.

ప్రజ్ఞాన ఘనయైన శ్రీదేవి పుష్టిరూపమున సంస్థితురాలైన సచ్చిదానందలహరి. ఈమె శ్రీకామునకు బహువిధ పశుసమృద్ధిని, ధనసమృద్ధిని, జ్ఞాన సంపదను ప్రసాదించును.

5. పుత్ర పౌత్ర ధనం ధాన్యం హస్తశ్వా జావిగోరథమ్.

పజానం భవసి మాతా ఆయుష్మంతం కరోతుమామ్ ॥

-ఐహికార్థములయిన కళత్ర, పుత్ర, పౌత్ర, ధన, ధాన్య, పశుజన సమృద్ధిని అనుగ్రహించి, వాటిననుభవించు ఆయురారోగ్యముల నిమ్మని సాధకుడు మాతను వేడుకొనుచున్నాడు.

6. చంద్రాభాం లక్ష్మీం మశానాం సూర్యాభాం శ్రియ మీశ్వరీం ।

చంద్ర సూర్యాగ్ని సర్వాభాం మహాలక్ష్మీ ముపాస్మహే ॥

- షడద్వాతీత రూపిణియైన శ్రీమహాత్రిపుర సుందరి, చంద్ర, సూర్య, అగ్ని సంకాశయైన శ్రీలక్ష్మినుపాసింతునని శ్రీకాముని సంకల్పము.

- శ్రీలక్ష్మీ : చంద్ర, సూర్య, అగ్ని సంకాశయన, త్రిఖండయుతమగు శ్రీవిద్యా మంత్రరాజము; సోమ సూర్యాగ్ని మండలత్రయమైన కులకుండము, గ్రంధిత్రయము; అగ్ని షోమాత్మకములైన అక్షరరాశి, ఉదాహృతములు.

వికసమున భండపుత్ర, విశుక్ర, విషంగ, ఇత్యాది భండాసుర నామక పాపపురుష వధయై శాశ్వతైశ్వర్యసిద్ధి కలుగుచున్నది.

10. వర్షంతుతే విభావం దివో అభ్రస్య విద్యుతః ।

రోహంతు సర్వబీజా న్యవబ్రహ్మద్విషోజహి ॥

- సాధకుడు, శ్రీలక్ష్మిని, తన దయార్ద్ర వీక్షణములచే సకల ప్రాణికోటి సుఖ జీవనార్థము. వర్ష సమృద్ధిని కల్పింపుమని, తద్వారా భూమియందు సస్యవృద్ధి జరిగి, బ్రాహ్మణ రక్షణము, బ్రహ్మద్వేషనాశనము కావలయునని ప్రార్థించుచున్నాడు.

-'బ్రహ్మత్వం బ్రహ్మ విజ్ఞానాత్' అను శంకర భగవత్పాద వేదాంత డిండిమ వచనానుసారము, బ్రాహ్మణత్వమొక వర్ణ విశేషము కాదు. అది కేవలము బ్రహ్మ జ్ఞాన సముపార్జనముననే కలుగును అని శంకర భగవత్పాదులు సూచించిరి. ఇది లోకకళ్యాణార్థము ప్రార్ధన చేయబడినది గాన ఈ మంత్రము శాంతి పాఠముగా సుప్రసిద్ధము.

11. పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మ దళాయతాక్షి ।

విశ్వప్రియే, విష్ణుమనోనుకూలే త్వత్పాద పద్మం మయిసన్నిధత్వా ॥

- పద్మప్రియ, పద్మసంభవ, పద్మహస్త, పద్మాలయ, పద్మదళాయతాక్షియైన శ్రీదేవి పాదపద్మములను తన శిరస్సు (హృదయ)మునందుంచమని సాధకుడు ప్రార్థించుచున్నాడు.

పాదపద్మములన 'ప్రకాశ విమర్శ' పాదద్వయమే. ప్రకాశ, విమర్శనాత్మక విభూతి

కాలోత్పత్తి, భూతభవిష్య ద్వర్తమానములు కాలముచే కల్పింపబడిన యవకాశములు. శ్రీదేవిస్తన భారముచే వంగగా నేర్పడిన వళిత్రయ సంకేతమిదియే.

- స్తన భార దళన్మద్య పట్టబన్ధవళిత్రయా 'నాకసహస్రము' - బ్రహ్మాండపురాణం.

గజలక్ష్మికిరుప్రక్కలా గల గజములు, మద, మమకార సంకేతములు సువర్ణ కుంభములు ఆశా, ప్రీతి, నామకములు. అవి వర్షించు పయోధారలు 'తృప్తి' పరములు.

13. లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీమ్ ।
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురామ్ ॥
శ్రీమన్మంద కటాక్ష లబ్ద విభవ బ్రహ్మేంద్ర గంగాధరామ్ ।
త్వాం త్రైలోక్య కుటుంబనీం సరసిజాం వందేముకుంద ప్రియామ్ ॥

- క్షీర సాగర తనయ, శ్రీవిష్ణు హృత్కమలవాసిని, శ్రీరంగధామమున అనేక దేవకాంతలచే సేవింపబడునదియు, దేదీప్యమాన సూర్య తేజస్సుతో ప్రకాశించునది. త్రిమూర్తులచే ఉపాసింపబడునదియు, మందహాసముఖి, త్రిలోకములందు వ్యాపించిన వైష్ణవీశక్తియు అయిన, శ్రీదేవిని, ముకుందప్రియను. వందన పూర్వకముగా నమస్కరించుచున్నాను.

14. సిద్ధలక్ష్మీర్మోక్ష లక్ష్మి ర్జయలక్ష్మీః సరస్వతీ ।
శ్రీలక్ష్మీ ర్వరలక్ష్మీశ్చ ఏతన్నామమ సర్వదా ॥

- సిద్ధలక్ష్మిగా అప్రాకృతి సిద్ధులనిచ్చునది; మోక్ష లక్ష్మిగా నిర్వాణ సుఖమును, సాయుజ్యముక్తిని ప్రసాదించునది. జయలక్ష్మిగా సదాజయమును గూర్చునదియు,

-'ధర్మార్థ చింతితానర్థాన్ సర్వలోకేషు యచ్ఛతి అతోదేవీ సమాఖ్యాతా సర్వైస్సర్వార్థ సాధినీ'

- దేవీపురాణం.

-'సోమసూర్యానలాస్త్రీణియనే&న్ త్రాణ్యంబకాని సాతేన దేవీత్ర్యంబకేతిమునిభిః పరికీర్తితా'

- దేవీపురాణం.

- త్రయాణాం బ్రహ్మవిష్ణు రుద్రాణాం అంబికామాతా' - సౌభాగ్యభాస్కరం.

నరుడన పరబ్రహ్మ 'మనుస్మృతి'. అట్టి బ్రహ్మము నుండి పుట్టిన తత్వములు 'నాయణి' యని బుధులయభిప్రాయము.

శ్రీమాత, సముద్రము నందు శయనించునదికాన ఆమె 'నారాయణి'. సకల శుభప్రద, శోభయుక్త, సర్వార్థధాత్రీ, సోమసూర్యాగిన లోచని, రుద్రాభిన్నయగు నారాయణి. ఆమె శరణు కోరుచున్నాను.